మింగుడుపడని మెతుకు

— పులికంటి కృష్ణారెడ్డి

అతడు నన్నుచూస్తూనే ముసి ముసి గా నవ్వుతాడు! అంటే — అతడు నాకేమీ మేనమామ కొడుకు కాదు, నేనతనికి మేనత్త కొడుకునూ కాదు. పలకాబలపం పట్టిన చిన్ననాటి నుండి ప్రక్కన ప్రక్కన కూర్చుని చదువుకొన్న సహ విద్యార్థి కాదు. సమయా సందర్భాల్లో ఆదుకొనే స్నేహితుడు అసలే కాదు.

అయినా ఆతడు నన్ను చూస్తూనే చాలా తమాషాగా నవ్వుతాడు!— అలా నన్ను చూచి అతడు నవ్వాడంటే — ఆ రోజు నాకో మనియార్డరు ఉందని అర్థం. అందులో ఓ పావలావరకా తనదని ఆతడి స్వార్థం. ఇదీ అతడి నవ్వులోని అంతరార్థం!

ఒక్కొక్క రోజు ముభావంగా చూస్తాడు, అంటే-ఏదో ఓ ఉత్తరం మాత్రం ఉంటుందన్నమాట! మరొక్క రోజు మహా హడావిడిగా నన్నుచూచీ చూడనట్లు చూస్తాడు. ఆరోజు ఉత్తరం కానీ — మనియార్డరు కానీ — ఏదీ ఉండదు.

ఇప్పుడు అతడెవ్వరో పరిచయం చేయ వలసిన అవసరం లేదనుకొంటాను. ఆ రోజు నేను ఏదో పనిమీద బజారు వెళ్తూ మరో వీధిలో ప్రవేశించబోతున్నాను. ఆనుకోని విధంగా అతడు మా వీధి మొగదల్లోనే కనుపించాడు. ముభావంగా నావైపుచూశాడు.

అతనివద్ద నుండి నేను ఓ ఉత్తరాన్ని అందుకొన్నాను!

ఉత్తరాల్ని ఆతురతగా చింపి ఊహాలోకాల్లో విహరిస్తూ చదివే వయస్సులు కాకపోయినా— ఉత్తరాలంటే అదొక వెర్రి వ్యామోహం. ఎవరికైనా ఎప్పుడైనా! అడుగు అటుయిటు కదపకుండా అక్కడే నిలబడి చదివాను! చదువుతూ ఆలోచించాను. ఆలోచిస్తూ ఆనందపడ్డాను.

జిల్లా పౌరసంబంధ శాఖాధికారి నుండి వచ్చిన ఉత్తరం అది. ఉత్తరం అందిన వెంటనేవెళ్ళి ఆ అధికారిని కలుసుకోవాలట! ముఖాముఖి మిగతా విషయాలు ముచ్చటించు కోవచ్చునట!! ఓ జిల్లా అధికారి నాతో ముచ్చటించవలసిన విషయాలేముంటాయని సందేహంలో పడ్డాను. తినబోతూ రుచి అడగడ మెందుకని సందేహంలో నుండి సమాధానంలోపడి అటుపై ఒక్క అడుగులో యింట్లోపడ్డాను.

అది యిల్లు!

ఎండవానల నుండి కాపాడుతూ ఉంది. శీతా తప బాధల నుండి రక్షిస్తూ ఉంది.

పాత 'తుక్కు' నుంచి రైలింజన్

హౌరా ఎలక్ట్రిక్ రైలింజన్‌ల షెడ్‌లో పనిచేసే లోకో సిబ్బంది, పాత చెడిపోయిన యింజన్‌ల తుక్కుసామాను అంతా చేరదీసి అందులో పనికివస్తా యనుకున్న ముక్కల్ని; రైలుయింజన్‌ల విడి భాగాల్ని కలిపి ఒక ఎలక్ట్రిక్ రైలింజన్ తయారు చేశారు అని తూర్పు రైల్వే జెనరల్ మేనేజరు శ్రీ ఆర్. పి. సింగ్ ప్రకటించారు.

కాలిపోయినందువల్ల అవతల పారేద్దామని అట్టే పెట్టిన విద్యుత్ రైలు పెట్టె నొకదాన్ని తెచ్చి అందులో యీ విడి భాగాలు బిగించి దాన్ని ఒక కొత్త విద్యుత్ రైలింజన్‌గా మార్చిన యీ లోకో సాంకేతిక సిబ్బంది మొత్తం 25 మందిని కూడా అధికారులు ప్రశంసించారు. ఎందుకంటే యీ పాత తుక్కు నుంచి వీళ్ళు చేసిన యింజన్‌కి అయిన ఖర్చు రు. 8 లక్షల చిల్లర. కొత్త యింజన్ కొంటే రు. 35 లక్షల రూపాయలు అవుతుంది. ఈ తుక్కు యింజన్‌ని హౌరా షంటింగ్ యార్డ్‌లో వుపయోగిస్తారు.

మింగుడు పడని మెతుకులు

తిన్నా తినకున్నా కాళ్ళు కడుపులో పెట్టుకొని పడుకోనిస్తూ ఉంది. ఎక్కడెక్కడ ఎలా ఎలా తిరిగినా కడకు చేరవలసినచోటు అదేకాబట్టి చేరబోతే కిక్కురుమనకుండా చేరదీస్తూ ఉంది. అలాంటప్పుడు అది ఎలాఉన్నా దానిని కనీసం దాని పేరుతో దానిని 'యిల్లు' అనకపోతే అపచారమే అవుతుంది.

ఆ యింట్లో అర్ధాంగి ఆరు మంది బిడ్డలతో హాయిగా జీవిస్తూ వుంది!

అది యిల్లు! అందులో ఆమె హాయిగా జీవిస్తూ ఉంది!! అని అనుకోకపోతే ఈ బ్రతుకులో ముందుకు వెళ్ళడం ముక్కుకు దారం వేసి లాగినట్లే ఉంటుంది.

ఆ యింట్లో వున్నవి రెండే రెండు గదులు. అందులోని ఒకానొక గదిలో ఒక మూల వంటగది. ఒకమూల బాత్‌రూమ్. మరొక మూల స్టోర్‌రూమ్. వంట గదికి బాత్‌రూమ్‌కి ఎదురుగా వున్న గోడమీద విలువెత్తు ఎత్తులో స్టాండ్‌మీద పూజగది. ఈ గదిని ఆనుకొని వున్న యింకొక్క గది సమయా సందర్భాల్ని బట్టి డైనింగ్‌హాల్‌గా— బెడ్‌రూమ్‌గా— గెస్ట్‌రూమ్‌గా అవతారాలు దాల్చి సామాన్యుడి అవసరాలను సర్దుబాటు చేస్తూ వుంటుంది. ఈ రెండు గదులకు ముందున్న మూడడుగుల ఖాళీజాగా పోర్టికో!

ఇంట్లో అడుగుబెట్టి పోర్టికో దాటి హాల్లో నిలబడ్డాను ఓ క్షణం!

బాత్‌రూమ్‌లో చంటిద్దానికి రెండో అమ్మాయి స్నానం చేయిస్తూ వుంది వంట గదిలో మండని పొయ్యితో అర్ధాంగి మండి పడుతూ వుంది. మూడో అమ్మాయి స్టోర్ రూమ్‌లో నిలబడి కుండలోని బియ్యాన్ని చేటకు తోడుకొంటూ వుంది. నాలుగో అమ్మాయి ఆ గదిలో ఖాళీగా వున్న నాలుగో గదిలో కూర్చుని కూరలు తరుగుతూ వుంది.

రాశి చక్రంలో నాలుగు మూలల్లో నాలుగు గ్రహాలుంటే— అలాంటి జాతకుడు అదృష్టవంతుడట! నా రాశి చక్రం ఆ గది. ఆ గదిలో నాలుగు మూలల్లో నలుగురు కూతుళ్ళు! నా అదృష్టానికి నాలో నేనే పొంగిపోతూ నిలబడ్డాను.

ఇంటికి దూరమయిన పెద్దమ్మాయి పోర్టికోలో కూర్చుని— 'నా నెత్తిన ముంతడు నీళ్ళు పోయరాదా అమ్మా!' అని మూలుగుతూ వుంది.

సుపుత్రుడు ఊరిని సర్వే చేయడానికి బయలుదేరాలి. ఆలస్యాన్ని భరించ లేకుండా పోతున్నాడు. బాత్‌రూమ్ ఖాళీగా లేదు. తొందరగా తెమలమని చిందులు తొక్కుతున్నాడు!

ఇందరి మధ్య నేను!

వీళ్ళందరు కొందరు కాలేజీకి— కొందరు హైస్కూలుకు— కడపటిది 'కాన్వెంట్' కు వెళ్ళుతున్న వాళ్ళే! ఏవో సెలవులు కాబట్టి అందరు ఇంట్లోనే వున్నారు. సెలవు రోజులు కాకుంటే ఉదయాన ఆ యింటి వాతావరణం మరీ జోరుగా వుంటుంది. 'నువ్వు ముందా? నేను ముందా?' అని పోటీలు పడతారు. స్నానాలు చేస్తారు. ఉన్నది అంతో యింతో తింటారు. నీట్‌గా ముస్తాబై వెళ్తారు. అక్కడ వాళ్ళేం నేర్పుతున్నారో? వీళ్ళేమి నేర్చుకుంటున్నారో? వాళ్ళకే తెలియాలికానీ— వీళ్ళందురు కలిసి నాకు మాత్రం ఓపిక నేర్పారు!

నేర్చుకున్న ఓపిక యిలాంటి సమయాల్లో చాలా అక్కరకు వస్తూ వుంది.

"ఓ జిల్లా అధికారి నీ మొగుణ్ణి ఆహ్వానించాడంటే ఏమనుకున్నావ్?" అని అర్ధాంగి ముందర దర్జాగా ఓ పోజుపెట్టి — ఆ దర్జాతోనే ఓ ప్యాంటును షర్టును 'చెంబిస్త్రీ' చేయించుకొని, అంతకంటే దర్జాగాధరించి, అద్దమ్ముందు నిలబడి సర్దుబాట్లు సరిచేసుకొని ఆ తరువాత ... ఆ తరువాత ఆమెవైపు తిరిగి—ఆమెవైపు తిరిగి, ఆ తరుణంలో అంతకంటే, అడుగు ముందుకు వెయ్యలేక ముసి ముసి నవ్వులతోనే ముచ్చట తీర్చుకొని బయలుదేరుదామన్న భావానికి బాధగా స్వస్తి చెప్పాను!

ఆరుమంది బిడ్డలతో అసలే సతమతమై పోతున్న సతీమతల్లిని మరింత సాధించడం యిష్టంలేక అయిష్టంగానే పండ్లాడిన దవడల్లా తయారైన పాతపెట్టెలో నుండి ఓ ప్యాంటు షర్టును తీసి నాకు నేనే 'చెంబిస్త్రీ' కార్యక్రమాన్ని నెత్తిన వేసుకొన్నాను. 'ఓయబ్బో! ఈ వేళేదో వాన వచ్చేటట్లుగానే ఉంది!' అని సతీమణిగారి దగ్గరనుండి సాధింపు మాటలు వినిపిస్తున్నాయి. లెక్కచేయడానికి నాకు తీరికెక్కడిది? జిల్లా అధికారి సందర్శనానికి వెళ్ళాలిగా మరి!

ఇంటిలో నుండి వీధిలో పడ్డాను!

కార్లల్లో మనుష్యులు. సైకిళ్ళ మీద మనుష్యులు. రిక్షాల్లో మనుష్యులు. నడుస్తూ మనుష్యులు. వస్తూపోతూ వీధి నిండుకు మనుష్యులు. నాలుగు చినుకులు రాలితే పుట్టలో నుండి బయటపడిన ఈసుళ్ళలా మనుష్యులు. ఏదోకొళ్ళ బోతున్నట్లు కోరికల గుర్రాలమీద పరుగులు తీస్తున్నారు. వీళ్ళల్లో నేనూ ఒక్కణ్ణి! అయినా 'ఛీఛీ! ఏంమనుష్యులో?' అని అనుకొంటూనే చాలా జాగ్రత్తగా నడిచాను — బస్టాండు చేరుకోవడానికి!

బస్సుస్టాండు చేరుకున్నాను.

నీరెండలో నిగనిగలాడుతున్నాయి బస్సులు. అవి పులుముకున్న ఎరుపు రంగు అవి

సాధిస్తున్న విప్లవానికి సంకేతమా? లేక వాటి జోలికి పోతే ఎదుర్కోవలసిన అపాయానికి అర్థమా? అంతుపట్టవ్వడంలేదు.

అక్కడా మనుష్యులే!

బస్సులో ఎక్కుతూ మనుష్యులు. బస్సులో దిగుతూ మనుష్యులు. బయలుదేరుతున్న బస్సుల్ని వెంటాడుతూ మనుష్యులు. బస్సుల్ని ప్రదక్షిణంచేస్తూ మనుష్యులు. బస్సుకోసం ఎదురుచూస్తూ మనుష్యులు. ఎటుచూచినా మనుష్యులే!

నిలబడడానికి చోటులేదు బస్సుస్టాండులో! బస్సుల్లో ఎక్కడానికి వీలుపడడంలేదు తొక్కులాటల్లో!!

ఇలాంటి పరిస్థితిలో యిరుక్కొన్న అనేకానేకమంది ప్రయాణీకుల్లో నేనూ ఒక్కణ్ణి!

నిలబడి నేను ఎక్కవలసిన బస్సుకోసం ఎదురుచూస్తున్నాను.

"వానలు కురవలేదంటున్నారు. కరువు కాటకాలతో కిటకిటలాడుతూ ఉన్నామంటారు. తాగడానికి నీళ్ళులేవంటారు. మరి రైళ్ళల్లో చూడు. బస్సుల్లో చూడు. కూర్చోను తావు దొరకడంలేదు. ఎక్కడున్నారో? యేమో? యింతమంది జనం? వచ్చేపొయ్యేవాళ్ళకు నిలికేలేదు." అని వాపోతున్నాడు ప్రక్కన నిలబడివున్న ఓ ప్రయాణికుడు.

నిజమేనేమో అనిపించింది

అంతలోనే నేను ఎక్కవలసిన బస్సు వచ్చింది.

బస్సు ఎక్కాను.

ఎక్కాననడం కంటే ఆ తొక్కులాట మధ్య తగులుకొంటే వాళ్ళే నెట్టి నెట్టి లోపలికి నెట్టేశారనడం సముచితంగా వుంటుంది.

ఓ సీట్లో అతి ప్రయాస మీద కూలబడ్డాను.

చెంబ్రిస్తే గుడ్డలవైపు చూసేసరికి కళ్ళల్లో నీళ్ళు తిరిగినంత పని అయింది.

వాటి రూపు రేఖలు పోల్చుకోలేనంతగా మారాయి. కొదువకు భుజంమీద చొక్కా కాస్త పిగిలింది.

నా అదృష్టాన్ని గురించి విచారపడుతూ— ఈ గొడె మందల్ని గురించి తలపోసుకొంటుంటే బస్సు జిల్లా కేంద్రంలో అడుగుపెట్టింది. హైరోడ్డుమీద అతి జాగ్రత్తగా నడిచింది. ఆ తరువాత హుందాగా బస్సు స్టాండులో నిలబడింది. బస్సులో ఎక్కడానికి ఎంత ప్రయాస పడవలసి వచ్చిందో దిగడానికి అంత ఇబ్బంది పడవలసి వచ్చింది!

బస్సు దిగాను.

ప్రయాణపు బడలిక కాదుకానీ బస్సు ఎక్కి దిగేసరికి తల ప్రాణం తోకకే వచ్చింది. ఆ ప్రాణాన్ని మరలా తలకే చేరవేయాలంటే గొంతులో కాస్త కాఫీ పోయవలెననిపించింది.

బస్సుస్టాండ్ ప్రక్కనే వున్న ఓ హోటల్లో అడుగు పెట్టాను.

అక్కడా మనుష్యులే!

నిలబడడానికి కూడా తావులేనంత రద్దీ! ఒక్కొక్క కుర్చీ వెనుక ఇద్దరు ముగ్గురు క్యూలో నిలబడి వున్నారు. కిరసనాయిలు కోసం క్యూ. చక్కెర కోసం క్యూ. బ్రదుకులో నిత్యావసర వస్తువులు కొనడానికి 'క్యూ' బాధలు తప్పకుండా వుంటే తినడానికి కూడా క్యూ! అందులో ఒకడు తింటూంటే వెనుక నిలబడిన ముగ్గురి ఆకలి చూపులు తింటున్నవాడి మీద. ఆ దృశ్యం కనుల ముందు మెదులుతూంటే ఒళ్ళు జలదరించింది. ఈ నవనాగరిక సమాజంలో మనం సాధించిన సభ్యతమీద లేచిన పుండులా వుంది ఆ దృశ్యం. ఒంటపట్టించుకోలేక కాఫీ తాగడానికి తాత్కాలికంగా వాయిదా వేసి బయట పడ్డాను.

"చక్కెర కిలో రెండు రూపాయలు అమ్మినపుడు చూశాను. నాలుగు రూపాయలు అమ్మినపుడు చూశాను. ఆరు రూపాయలు అమ్మినపుడు గమనించాను. పది రూపాయలు అమ్ముతున్నప్పుడు చూస్తూనే ఉన్నాను. ధర పెరిగేకొద్దీ హోటల్లో రద్దీ కూడా పెరగతావుందే కానీ తరగడం లేదే? ఎక్కడున్నారో? యేమో? ఈ జనం! వాళ్ళ చేతికి ఎట్లా వస్తావుందో? యేమో? ఈ డబ్బు!"

'హోటల్లో కాస్త రద్దీ తగ్గితే వెళ్ళవచ్చులే!' అని హోటలు ముందు ఓపిగ్గా ఎదురు చూస్తున్న గుంపులో ఓ మనిషి అంటున్నాడు.

'నిజమే! ఈ డబ్బు ఎక్కడుందో? యేమో? కొందరు నీళ్ళప్రాయంగా ఖర్చు పెడితే, కొందరు నీరిగిచస్తున్నారు.'

ఆలోచిస్తూ నడుస్తున్నాను.

వీధి— లారీలతో, బస్సులతో, కార్లతో, రిక్షాలతో, సైకిళ్ళతో, నడుస్తున్న మనుష్యులతో కిటకిటలాడిపోతూ వుంది.

"డబ్బెక్కడుందో?" అంటే చేతనైనవాడి చేతుల్లోఉంటుంది. అంతకంటే చేతనైనవాడు ఎదురైతే వాడి చేతిలోనుండి వీడి చేతిలోకి మారుతుంది. ఇలానే చేతులు మారుతూ ఉంటుంది.

ఆలోచన నడకను మరిపించింది. జిల్లా అధికారి ఆఫీసులో అడుగు పెట్టాను.

అక్కడ ఆ ఆఫీసు జవాను ద్వారా నా రాకను ఆఫీసరుగారికి తెలియచేశాను.

లోనికి రమ్మన్నారు ఆఫీసర్‌గారు.

వెళ్ళాను.

ఆయన నన్ను చూస్తూనే గౌరవ సూచకంగా పైకి లేచాడు. మర్యాద పూర్వకంగా రెండు చేతుల్ని జోడించాడు.



ఆయన చేస్తున్న మర్యాదలకు నా మనస్సు పులకించింది.

ఆ తరువాత ఆయన కూర్చుంటూ నాకూ ఒక కుర్చీ చూపించాడు కూర్చున్నాను.

"మీ లాంటి ఓ ప్రముఖ రచయితను కలుసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఈ జిల్లాకు వచ్చి కొంతకాలమే అయింది. మిమ్మల్ని కలుసుకోనే అవకాశం దొరకలేదు మీ రచనలద్వారా మిమ్మల్ని చాలా కాలంగా ఎరుగుదును. కానీ యిదే ప్రత్యక్ష పరిచయం. ఈ రోజు చాలా సుదినంగా భావిస్తున్నాను." ఆయన ఆ మాటలు అంటూంటే ఆయన మొగం ఆనందంతో వెలిగిపోతూ ఉంది.

సాయంకాలం పూట మా వీధిలో యింటింటి వీధిగుమ్మం చూడముచ్చటగా ఉంటుంది. వచ్చేపొయ్యేవాళ్లని చూడాలనో, వీధిగాలి పీల్చాలనో ఆడవాళ్ళు గుమ్మాల్లో కూర్చుని వయ్యారంగా గోడలకు వాలబడి ఉంటారు. వాళ్ళు కూడా అటు యిటు కదలరు. కనీసం పైట కూడా సర్దుకోరు ఈ ప్రముఖ రచయిత రాకను గమనించి. కానీ ఆఫీసరు మాత్రం అందలాలెక్కిస్తున్నాడు. ఆ సంగతి తలచుకొని ముసి ముసిగా నవ్వుకొన్నాను నాలో నేను. నా నవ్వు ఆఫీసరు గారికి మరింత హుషారు నిచ్చినట్లుంది.

"ఇంతకాలం మీరు కథారచయితలే అనుకొన్నాను. మొన్న టీవీలో మీ బుర్రకథ కార్యక్రమాన్ని, అంతకు మునుపు ఎప్పుడో రేడియోలో మీ నాటికను విన్నతరువాత మీ మీద మరింత గౌరవం పెరిగిపోయింది. మీ బహుముఖ ప్రజ్ఞకు నా జోహార్లు!"

పొగిడించుకోవడం సరదాగానే ఉంటుంది. మరీ ఆ పొగడ్తలు అగడ్తలు దాటుతూంటే కొంత యిబ్బంది పడవలసి వస్తుంది. అలాంటి యిబ్బందిలో పడ్డాను నేను. ఆఫీసరుగారు అదేమీ పట్టించుకొన్నట్లు లేదు.

"అరవై నాలుగు లలితకళల్లో సాహిత్యము, సంగీతము, చిత్రలేఖనం, నాట్యము ప్రముఖ స్థానాన్ని వహిస్తాయి. ప్రయత్నంతో అన్నింటినీ సాధించవచ్చునంటారు కొందరు. నేను దీనితో ఏకీభవించను ఇవన్నీ పూర్వజన్మ సుకృతాలంటాను నేను. మీరేమంటారు?"

ఓ నవ్వు నవ్వి ఊరకున్నాను.

"అరె! యిది మరీ చిత్రంగా ఉందే! మీలాంటి రచయితల్ని కలవడమే అరుదు.

మింగుడు పడని మెతుకులు

అలాంటి సందర్భాల్లో వినవలసిందే కానీ వినిపించడం అవివేకమే అవుతుంది అది అంతేలే! రచయితల గాలి సోకితే మాటలు రానివాళ్లకు కూడా మాటలు వచ్చేటట్లుగా ఉంది."

తాను చాలా చక్కగా మాట్లాడానన్న అభిప్రాయంతోనేమో హాయిగా నవ్వుకొంటున్నాడు.

"నన్ను రమ్మనమని తాకీదు పంపారు. ఎందుకో చెప్పారు గాదు!" విషయం ఉట్టి పడేలా అడిగాను.

"అవునుగదా మరి! ఆ సంగతే మరచి పోయాను. చూడండి. ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో జనాభా సమస్య అతి ముఖ్యమైనది విపరీతంగా పెరిగి పోతున్న జనాభాను అరికట్టాలంటే ప్రజల్ని మేలుకొలపాలి. ఒకప్పుడు మనం ముక్కోటి ఆంధ్రులమని మురిసిపోయాం. కానీ యిప్పుడంతకు రెట్టింపయ్యాము. ఇది యిలానే కొనసాగితే ఒకనాటికి ఈ భూమిమీద నిలబడడానికి చోటు కూడా ఉండదు!" గుక్క తిప్పుకోవడానికన్నట్లుగా కాసేపు ఆగాడు ఆఫీసర్.

ముందడుగు

ఏ రంగంలోనూ
ముందడుగెయ్యలేని మనం
ఒక్క
సిటీబస్సుల్లోనే
ముందడుగెయ్యడం

— టి. ఎల్. కాంతారావు

నా యిల్లు— నా వీధి— బస్సుస్టాండ్— బస్సు— హోటల్— అన్నీ ఒక్కసారి నా కళ్ళ ముందు మెదిలాయి. ఆఫీసర్ చెప్పిన మాట వాస్తవమనిపిస్తూ వుంది.

"అందువల్ల ప్రభుత్వం ఆటా పాటా కార్యక్రమం ద్వారా పల్లెల్లో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయ సంకల్పించింది. ఈ లాంటి కార్యక్రమాలకు మీ లాంటి రచయితల సహకారం అవసరం!"

ఆఫీసర్ చెబుతున్నాడు. ఇందులో నా సహకారం ఏ విధంగా వుంటుందో? అన్న ఆలోచనలో పడ్డాను నేను.

"మీరు కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓ చక్కని బుర్రకథ రాయాలి. మీరే స్వయంగా మీ దళంతో పల్లె పల్లెలా ఈ బుర్రకథ ప్రదర్శనలు యివ్వాలి దీనికి తగిన ప్రతిఫలం ప్రభుత్వం ఎలాగు మీకు ముట్టచెబుతుందనుకోండి!"

నేను చాలా సంతోషపడ్డాను— వచ్చే ప్రతిఫలం వేన్నీళ్ళకు చన్నీళ్ళు తోడయినట్లవుతుందని!

"ఇద్దరు లేక ముగ్గురు చాలు! అని అనుకొన్నాం మనం ఒకప్పుడు. ఇప్పుడు 'మే మిద్దరం—మాకిద్దరు!' అంటున్నాం. చైనావాడేమో 'మే మిద్దరం!—మాకొక్కరు!' అంటున్నాడు దీనిని దృష్టిలో పెట్టుకొంటే మంచిదనుకొంటాను!" ఆఫీసరు అన్నాడు.

'అలాగేనండి!' అన్నాను.

కృతజ్ఞతా పూర్వకంగా చేతులు జోడించి సెలవివ్వండి!' అని అడిగాను.

"కవిగారూ! మీరు మరోలా అనుకోకుంటే ఓ చిన్న విన్నపం!"

ఆఫీసరుగారి వినయ సంపత్తికి ముగ్ధుడనై ఆయన మొగంలోనికి అలానే చూస్తూ వుండిపోయాను.

"మీ కథన్నా—పాటన్నా— మా ఆవిడ చెవి కోసుకొంటుంది. మీ అభిమాన పాఠకురాలామె. అభిమాన రచయితను చూడాలని ఆమె కోరిక. ఈ పూట మీరు మా యింటికి భోజనానికి వస్తే ఆమె కోరిక తీరుతుంది. మా యిల్లు పావనమవుతుంది."

ఆ అర్హత నాకు వుందో లేదో కాని— కాదనలేక పోయాను.

ఇద్దరం కలిసి బయలుదేరాము.

'మే మిద్దరం! మాకు ఒక్కరు!' అన్న చైనావాడి నిర్ణయం చెవుల్లో గింగురులాడుతూ వుంది. నాయిల్లు నా కండ్లముందు మెదిలి నన్ను వెక్కిరిస్తూ ఉంది. చేతులు కాలిన తరువాత ఆకులుపట్టుకుని ప్రయోజనమేమిటని మనస్సు పశ్చాత్తాపపడుతూ ఉంది ఇలాంటి సిద్ధాంతాలతో ముందు జాగ్రత్తపడి ముచ్చటగా బతుకుతున్న వాళ్ళని తలంచుకొని మనసు ఈర్ష్యపడుతూ ఉంది.

ఓం శ్రీ మాత్రే నమః

నవశక్తి నిలయం నుంచి భక్తులకు వినూత్న అవకాశము

శ్రీ మురుగన్స్ మరియు జగద్గురువులు ఆశీర్వాదముతో దైవదత్తమైన వస్తువు రూపొందించు సదస్సు

శ్రీ కంచి కామకోటి శ్రీ జయేంద్ర సరస్వతి,
శ్రీ శృంగేరి శారదాపీఠ మహా సన్నిధానము,
గోండల్ శ్రీ ఆచార్య శ్రీ శరణతీర్థ మహరాజ్
మరియు ఇతర ఋషి తుల్యులు.

1.	శ్రీ మహామేరు (పంచ లోహాలు) $2\frac{1}{4}'' \times 2\frac{1}{4}''$	రూ. 450—00
2.	శ్రీ మహామేరు (పంచ లోహాలు) $1\frac{1}{2} \times 1\frac{1}{2}''$	రూ. 250—00
3.	దృష్టి నివర్తి యంత్రము.	రూ. 45—00
4.	దృష్టి నివర్తి డాలర్ (ఈ యంత్రము కలిగియున్న వారికి దుష్ట శక్తుల ప్రభావాన్ని తొలగించి, దృష్టి దోషమును హరించి ప్రమాదములు మొదలైనవి జరగకుండును. ఏటు వంటి ఒడుదుడుకులు, కష్టములు సంభవించకుండా కాపాడును. గృహములోగాని, వ్యాపారములోగాని కూడ ఉంచుకొనవచ్చును).	రూ. 37—00
5.	వివాహప్రాప్తి డాలర్ (వివాహములు త్వరగా జరుగుటకు)	రూ. 45—00
6.	ధనప్రాప్తి డాలర్.	రూ. 45—00
7.	కామాక్షి డాలర్.	రూ. 45—00
8.	శ్రీ చక్రం యంత్రం 3" × 3"	రూ. 115—00
9.	శ్రీ చక్రం డాలర్.	రూ. 45—00
10.	స్ఫటికమాల 54 పూసలు	రూ. 60—00
11.	ఒరిజనల్ తామరమాల 54 పూసలు	రూ. 100—00
12.	నవగ్రహ డాలర్లు (9 రకములు) ఒక్కొక్కటి.	రూ. 37—00
13.	రుద్రాక్షమాల 54 పూసలు	రూ. 250—00
14.	ఎలక్ట్రానిక్ బ్రాస్‌లెట్ 12 రాశులు ఒక్కొక్కటి	రూ. 20—00
15.	అష్టలక్ష్మి మరియు ఇతర దేవతా డాలర్ [ఎంబోసిడ్‌నమూనా]	రూ. 105—00

ఆర్డరుతో సరుకు విలువలో 25 శాతమును ముందుగా పంపవలెను.

వస్తువులు వి.పి.పి. పోస్టు ద్వారా పంపబడును.

సంప్రదించండి.

విశ్వకర్మజ్ఞ శ్రీ విద్యా ఉపాసక స్వామీజి,

శ్రీ ఎస్. టి. మురుగభూషణం.

(ప్రెసిడెంట్ మరియు సలహాదారుడు)

నవశక్తి నిలయం,

153, లాయిడ్స్‌రోడ్, గోపాలపురం, మద్రాసు–600086.

ఫోన్ : 812012. ఉత్తర ప్రత్యుత్తరములు తమిళము మరియు ఇంగ్లీషులో.

మింగుడు పడని మెతుకులు

ఆఫీసరు గారింట్లో అడుగు పెట్టాము.

అడుగు పెట్టీ పెట్టడంతోటే "రాజ్యలక్ష్మీ!... రాజ్యలక్ష్మీ! యిలావచ్చి చూడు ఎవరు వచ్చారో?" అని అంటూంటే అతడు పొందుతున్న సంతృప్తి నన్ను సమ్మోహితుణ్ణి చేస్తూ ఉంది.

ఆమె రావడానికి ఓ అయిదు నిముషాలు పట్టింది!

ఆమెను చూస్తూ ఓ క్షణం కన్నార్పలేక పోయాను—నిండుచూలాలు.

నడువలేక నడుస్తూ ఉంది. ఆఫీసరుగారి మాటల్నిబట్టి నన్నెవరో ఓ ముఖ్యమైన వ్యక్తిగా భావించి ముసి ముసిగా నవ్వుతూ నమస్కరించింది. నేను ప్రతి నమస్కారం చేస్తూంటే 'ఎవ్వరనుకొన్నావ్? మీ అభిమాన రచయిత!' అని గర్వంగా పరిచయం చేస్తున్నాడు, అంతలోనే రకరకాల సైజుల్లో ఓ గుంపు యింట్లో జొరబడింది.

ఆఫీసరుగారి పరిచయం ఆ గుంపు మీదికి మళ్ళింది.

"వీళ్ళిద్దరు కాలేజీ–యిదో వీళ్ళిద్దరేమో హైస్కూలు– వీడేమో కాన్వెంట్! మా పిల్లలు!"

ఆకలివేళ. ఆదరాబాదరా అంతా అన్నంతిని మళ్ళీ వెళ్ళవలసిన అవసరమేమో! పిల్లలెవ్వరూ ఈ పరిచయాన్ని పెద్దగా పట్టించుకోలేదు

నేను యిబ్బందిగా నవ్వుముఖం పెట్టాను.

భోజనాల వద్ద కూర్చున్నాము.

మాటలకు చేతలకు మనువు కుదరకపోవడానికి కారణ మేమిటని మనసు మధన పడుతూ వుంది. ఆలోచిస్తున్న మనస్సు అన్నంమీద లగ్నం కావటం లేదు.

"కవిగారు సరిగా భోజనం చేయడంలేదు. మీ అభిమాన పాఠకురాలి చేతి వంటలు రుచించడం లేదా?"

అన్నాన్ని రసంతో కలుపుతున్నట్టుగా ఆఫీసర్ మాటల్ని నవ్వుతో కలిపాను.

"నా అభిమాన పాఠకురాలి చేతి వంటలు అద్భుతంగా వున్నాయి. మింగుడు పడంది మెతుకులు కాదు. ఇంతవరకు మీరు చెప్పిన సిద్ధాంతాలు!" అని అందామనుకొన్నాను. కానీ అనలేకపోయాను.